AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

**Cir.No.02/2025/SP/TS** **Date: 18-01-2025**

**జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,**

**ఆత్మీయ సాయిరాం.**

**అఖిల భారత శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, భారతదేశం సౌత్ జోన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ముకుందన్ గారి ద్వారా అందిన శతజయంతి వేడుకల ప్రణాళిక Vision - 2025 document ను ఈ సర్క్యులర్ తో జత పరుస్తున్నాను.**


**శ్రీవారి శతజయంతి వేడుకలకు ఇప్పటికే అందరం సిద్ధమై, చక్కటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న తరుణంలో ఈ డాక్యుమెంట్ చక్కటి మార్గదర్శిగా తోడ్పడగలదని విశ్వసిస్తున్నాను.**

**జీవితంలో అత్యంత అరుదైన సువర్ణ అవకాశం భగవానుని శతజయంతి వేడుకలలో భాగస్వాములు కావడం. ద్విగుణీకృత ఉత్సాహంతో శ్రీవారి శతజయంతి వేడుకలలో అందరం ఆనందంగా పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందుదాం.**

**ప్రేమతో,**
**సదా సాయి సేవలో,**

P. Venkat Rao

**పి.వెంకట్రావు**



ఓం శ్రీ సాయిరాం

# భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి

# శత జయంతి వేడుకలు–2025

## ప్రార్థనాపూర్వక కార్యాచరణ ప్రణాళిక 2025

### శ్రీ సత్యసాయి సేవాసంస్థలు, భారతదేశం - సౌత్ జోన్

- స్వామివారి శతాబ్ది ఉత్సవాలు జీవితంలో ఒక్కసారి మాత్రమే వచ్చే సువర్ణ అవకాశం. స్వామివారి దివ్యానుగ్రహము వల్లనే మనము ఎంపిక కాబడి, ఈ ఘనమైన దివ్య వేడుకలలో భాగం పొందగలిగాము.
- ప్రియమైన స్వామివారు మనపై కురిపించిన అవకాశం ఇది, మన స్వీయ ఎంపిక కాదు. కాబట్టి భగవంతుడు ఇచ్చిన ఈ అవకాశాన్ని సంపూర్ణంగా ఎలా వినియోగించుకోవాలి అన్నదానిపైనే మనం దృష్టిని సారించాలి.
- మనం అభివృద్ధి చేసుకోవలసిన మూడు గుణాల గురించి స్వామి ప్రస్తావించారు — కష్టపడి పనిచేయడం ( Hard work ), చిత్తశుద్ధితో పనిచేయడం ( Sincerity ) మరియు నిత్యపురోగతి ( Daily Improvement )
- రోజువారీ మెరుగుదల ఎందుకు ? నిన్నటి పద్ధతిలోనే పనులు చేస్తుంటే, ఫలితం కూడా అలాగే ఉంటుంది.
- సాధనలో పురోగతి చెందాలంటే సాకులు చెప్పకూడదు, సాకులు చెప్పేవారు పురోగతి చెందలేరు.
- సాధనను అమలు చేయడంలో మాస్టర్స్‌గా ఉండాలి తప్ప, సాకులు చెప్పడంలో కాదు.
- మన సేవ అనుకున్న లక్ష్యములను అందుకోకపోతే, అందుకు కారణాలు తక్కువ లక్ష్యం (Low Aim ), సోమరితనం (Laziness ), ప్రేరణ లేకపోవడం (Lack of urge ) మరియు ప్రతికూలత (Negativity ).
- మనము స్వామితో ఉన్నప్పుడు, నిజానికి ప్రతిదీ మన ద్వారా సాధ్యమవుతుంది. తక్కువ లక్ష్యం నేరం (Low Aim is Crime)
- మనం మన సేవను చక్కగా చేస్తే ఏమి జరుగుతుంది ? స్వామివారు భగవంతుని బ్యాంకు (ఆధ్యాత్మిక బ్యాంక్ ) గురించి చెప్పారు. మనం చేసే అన్ని మంచి పనులు మన బ్యాంక్ ఖాతా

క్రెడిట్ కాలమ్‌లో చేర్చబడతాయి. స్వామివారి దయ రూపంలో మనం దానిని అవసరమైనపుడు ఉపయోగించుకోవచ్చు. అది మన హక్కని స్వామి చెబుతారు.

స్వామి మనకు సూచించిన గుణాలు ఏమిటి?

వినయంగా ఉండండి, అందరితో మర్యాదగా ఉండండి, నిజాయితీగా ఉండండి, మిమ్మల్ని స్వామి ఎన్నుకున్నారని, మీలో అంతః ప్రేరణ కల్పించి, స్వామివారి సంకల్పం మీ ద్వారా అమలు చేస్తున్నారని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి.

- స్వామివారి దివ్యసంరక్షణలో ఉండటం యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

  ఒకసారి స్వామి ఒక కుటుంబాన్ని ఇంటర్వ్యూకి పిలిచారు. వారి కొడుకు వేలికి స్వామివారి ఫోటో ఉన్న ప్లాస్టిక్ ఉంగరం ఉంది. స్వామి దానిని తీసుకుని గాలిలో ఊదగా, అది క్షణాల్లో విలువైన పంచలోహ ఉంగరంగా మారింది. “స్వామి ఈ పనిని క్షణాల్లో చేయగలిగితే, మీరే దైవం చేతిలో ఉన్నప్పుడు స్వామి మిమ్మల్ని క్షణాల్లో మంచివైపు మారుస్తారు”, అని స్వామి అతనితో అన్నారు.

- మన జీవితంలో స్వామి అంటే ఏమిటి?

  ఈ ప్రశ్న ఒక విద్యార్థిని అడిగారు. అతను చెప్పిన సమాధానం చాలా అందంగా ఉంది. స్వామియే నా జీవితం ఎందుకంటే నా ఆలోచన, మాట, క్రియ అన్నీ స్వామివారి వల్ల సక్రమంగా కొనసాగుతున్నాయి, కాబట్టి స్వామియే నా జీవితం అని చెప్పాడు.

- స్వామిని ఎలా పొందాలి?

  గొప్ప కృషి, పరిపూర్ణ అంకితభావం, నిర్మల భక్తి - ఇవన్నీ అవసరం. విలువైన బనారస్ చీరను కేవలం ఐదు రూపాయలకు బేరం చేయగలమా? స్వామిని పొందాలంటే, మనం స్వామిలా ఉండాలి.

- ఒకసారి స్వామి ఒక విదేశీ భక్తుడిని అడిగారు, ఏమి కోరుకుంటున్నావు? అని.

  “స్వామీ, నేను మీలో కలిసిపోవాలనుకుంటున్నాను” అని స్వామికి చెప్పాడు, ఆ భక్తుడు. “నువ్వు నాలో కలిసిపోవాలనుకుంటే, నాలాగే ఉండు”, అన్నారు స్వామి. ఈ ముఖ్యమైన ప్రత్యేక సమయంలో (శతజయంతి వేడుకలలో) మన బాధ్యతలను మరింత ఉత్తమంగా నెరవేర్చగలగాలి. అందుకు తగినట్లుగా సంసిద్ధులం కావాలి.

- మనం శ్రద్ధగా పనులు పూర్తి చేస్తే, స్వామి సర్వం చూసుకుంటారు (Do your best – Swami will do the rest )

- కొన్నాళ్ల క్రితం ప్రొఫెసర్ కస్తూరి గారికి స్వామివారు పంపిన నూతన సంవత్సర శుభాకాంక్షలు మనందరికీ కూడా ఒక సందేశం. ''సర్వేశ్వర సేవలో మీ సమయమంతా గడపాలని ఆశీర్వదిస్తున్నాను''.

- మనం ఏ స్థాయిలో విశ్వాసాన్ని కలిగి ఉండాలి ?
  ఒకసారి స్వామి ఇంటర్వ్యూ గది నుండి బయటకు వచ్చారు. అక్కడ పోర్టికోలో ప్రొ.అనిల్ కుమార్ ఉన్నారు. స్వామి ఆయనను 'ఏమి సమాచారం ?' అని అడిగారు. నక్సలైట్లు, ఫలానా సినీ నటుడిని కిడ్నాప్ చేశారని స్వామికి చెప్పారు, అనిల్ కుమార్, ''నిన్ను నక్సలైట్ల వద్దకు పంపితే ఏమవుతుంది'' అని ప్రొఫెసర్ అనిల్‌కుమార్‌ను స్వామి అడిగారు. ప్రొఫెసర్ అనిల్‌కుమార్ ఇచ్చిన సమాధానం మనకు ప్రేరణ. ''మరుసటి రోజు నక్సలైట్లందరూ భక్తులై, ఇక్కడికి స్వామి దర్శనానికి వస్తారు స్వామీ'' అన్నాడు.

# విజన్ 2025

## శతాబ్ది ఉత్సవం

- మూలాలకి ఎందుకు తిరిగి వెళ్ళాలి ?

  స్వామి మనకు చాలా చక్కని ఉదాహరణ ఇస్తున్నారు. చెట్టుమీది మామిడి పండు, తనను తాను స్వయంగా రక్షించుకోలేదు. చెట్టుయొక్క కొమ్మ, కాండం తనను తాను స్వయంగా రక్షించుకోలేదు. కానీ చెట్టుకు మూలమైన వ్రేళ్ళను మనం నీరు, పేడ మొదలైన ఎరువులతో జాగ్రత్తగా పోషించినపుడు, పూర్తి చెట్టును ఈ వ్రేళ్లే జాగ్రత్తగా చూసుకుంటాయి.

  మనము మూలాలపై దృష్టి కేంద్రీకరించినప్పుడు మరియు మూలాలను బలోపేతం చేసినప్పుడు, ప్రతిదీ దృఢమవుతుంది.

1) భజన

- భజన నాణ్యతను పెంచాలి. భజన ఉద్యమాన్ని మెరుగుపరచడానికి, బలోపేతం చేయడానికి మరియు విస్తరించడానికి చర్యలు చేపట్టాలి. "శరీరానికి భోజనం, మనసుకు భజన" అంటారు, స్వామి.

  భజన శిక్షణలో నిలకడ మరియు మెరుగుదల కనపరచాలి :

- ప్రతి వీధిలో భజన కేంద్రం ఉండాలని స్వామి ఆజ్ఞాపించారు. వృద్ధులు సులభంగా, ఎలాంటి ప్రయాస లేకుండా భజనకు హాజరు కావడానికి సహాయపడుతుంది.
- డివోటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ (సమితిలో ఉన్న పాత/కొత్త భక్తులను తరచూ సంప్రదించి, ఆహ్వానించడం) ద్వారా, ప్రతివారం భజనలో పాల్గొనేవారి సంఖ్య మెరుగుపరచాలి.
- బహిరంగ ప్రదేశాలు, దేవాలయాలు మొదలైన వాటిలో భజన పటిష్టం చేయాలి.
- స్నేహితులు, బంధువులు మరియు పొరుగువారిని ఆహ్వానిస్తూ వారానికోసారి గృహభజన తమ ఇంటిలో నిర్వహించుకునేలా భక్తులను ప్రేరేపించాలి. కొత్త భజన కేంద్రాలను ప్రారంభించేందుకు ఇది దోహదపడుతుంది.
- 2025లో ప్రతి సమితి, 100 కొత్త ఇళ్లలో భజన నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేసి అమలుపర్చాలి.
- "భజనపై స్వామివారి ఆదేశాలు" అను అంశం మీద గాయకులకు అధ్యయన మండలి నిర్వహించాలి. ప్రశాంతి నిలయం భజన బృందం సభ్యులు దీనిపై కొన్ని అందమైన వీడియోలను రూపొందించారు.

నెలలవారీ సాధనా శిబిరం అంశములు ఈ కార్యాచరణ ప్రణాళికతో జతపరచబడ్డాయి. భజన, నగరసంకీర్తనలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనుటకు, వ్యక్తిగత సాధనను బలోపేతం చేయుటకు సాధనా శిబిరం అంశములు దోహద పడతాయి.

2) నగర సంకీర్తన.

జాతీయ స్థాయిలో నిర్ణయించిన ప్రకారం, ప్రతి సమితి 2025లో 100 నగర సంకీర్తనలను నిర్వహించాలి.

3) బాల వికాస్ – ఏకీకరణ మరియు విస్తరణ.

- గత 3 సంవత్సరాలలో బాలవికాస్ వృద్ధిని విశ్లేషిద్దాం.
- రెగ్యులర్ బాలవికాస్ యొక్క ప్రస్తుత పరిస్థితిని విశ్లేషిద్దాం.
- బాల వికాస్ పూర్వ విద్యార్థుల నమోదుపై పూర్తిగా దృష్టి పెడదాము.
- ప్రస్తుతం పనిచేయని కేంద్రాలను పునఃపరిశీలించి, సాధ్యమైన చోట వాటిని పునరుద్ధరించండి.
- పాఠశాల మరియు గ్రామీణ బాలవికాస్ ని విస్తరించడానికి మరింత అవకాశం ఉంది.
- గురువులను శతజయంతి వేడుకలకు సన్నద్ధం చేయుటకు స్పష్టమైన ప్రణాళిక రూపొందించండి.
- 2025 లో బాలవికాస్ విస్తరణపై జిల్లా అధ్యక్షులు ఇప్పటికే నెలవారీ ప్రణాళిక తయారుచేసుకొని ఉండవచ్చు.

  జనవరి నుండి-డిసెంబర్ వరకు, ఒక్కో సమితి కన్వీనర్, ఇప్పటికే తమ సమితిలో ఉన్న బాలవికాస్ కేంద్రాలతో పాటు అదనంగా ఒక నూతన బాలవికాస్ కేంద్రమును ప్రారంభించుటకు ప్రోత్సహిస్తూ, క్రమబద్ధంగా పర్యవేక్షించాలి.

4) అంతర్గత స్వచ్ఛత :

- సభ్యులు మరియు ఆఫీస్ బేరర్ల వ్యక్తిగత సాధనను మెరుగుపరచడానికి స్పష్టమైన ప్రణాళికను రూపొందించాలి.
- శ్రీ సత్యసాయి సేవా సంస్థల అన్ని కార్యకలాపాల అంతిమలక్ష్యం అంతర్గత స్వచ్ఛత.

5) అందరినీ కలుపుకొని సంస్థ అభివృద్ధికి పాటుపడండి :

- ఈ దివ్య సంస్థలోకి ప్రతీ ఒక్కరినీ తీసుకురావాలని ఒక బాలవికాస్ దినోత్సవ సందర్భంలో మన స్వామి ఆదేశించారు.

- మనం చేయకపోతే, దీన్ని ఇంకెవరు చేస్తారు.
- మనం ఇప్పుడు దీన్ని చేయకపోతే, శతాబ్ది ఉత్సవాల సమయం కంటే మెరుగైన సమయాన్ని పొందగలమా ?
- ప్రతి రాష్ట్రంలో భక్త ప్రముఖులను గుర్తించాలి.
- బహిరంగ సభల నిర్వహణ చాలా ముఖ్యమైనది.
- మనము మాజీ ఆఫీస్ బేరర్లందరినీ కలిసి, వారి మార్గదర్శకత్వం, ఆశీర్వాదాలు పొందాలి. వారికి కృతజ్ఞత చూపించడంవల్ల స్వామివారు ఆనందిస్తారు.

6) శ్రీ సత్యసాయి రథయాత్ర (ఏప్రిల్ 2025-నవంబర్ 2026)

- సమాజంలోని అన్ని వర్గాల వారిని కలుపుకోవడానికి ఇది ఒక అవకాశం. శతాబ్ది ఉత్సవాల్లో అందరినీ భాగస్వామ్యం చేయండి.
- ఇప్పటికే కాలపరిమితి నిర్దేశించడంతో ఇప్పుడు ఒక్కో రాష్ట్రం, సాయంత్రాలలో అంతిమంగా రథం నిలిచిపోయే ప్రధాన పట్టణాలు మరియు నగరాలను ఖరారు చేయండి.
- అటువంటి కేంద్రాలలో కార్యక్రమాలు, అక్కడి ప్రదేశంలోని ప్రముఖుల వివరాలతో సహా ఖరారు చేయాలి.
- పూర్తి మీడియా కవరేజీ కోసం ప్రణాళిక చేయాలి.
- అన్ని చోట్లా స్వామివారిని అందరూ దర్శించుకోవడం కోసం చాలా నిశితంగా ప్రణాళిక చేసుకోవాలి.
- ప్రతి కేంద్రంలోని అన్ని రంగాల ముఖ్యమైన వ్యక్తులను మరియు అన్ని సామాజిక సంస్థలను బహిరంగ సభల కోసం ఆహ్వానించవచ్చు.
- మనం వ్యాసరచన పోటీలు నిర్వహించిన అన్ని విద్యా సంస్థల అధిపతులను ఆహ్వానించవచ్చు.
- చిన్న రథములు రాష్ట్రాల మారుమూల భాగాలకు వెళ్లవచ్చు. ఇక్కడ కూడా మనం స్పష్టమైన ప్రణాళికను రూపొందించాలి.
- ప్రతి కేంద్రంలో బహిరంగ సభలలో హాజరయ్యేందుకు వచ్చే వ్యక్తుల పేర్లు, వివరాలను సేకరించాలి. దీన్ని ప్రాంతాల వారీగా విభజించి ఆయా విభాగాలకు ఇవ్వాలి.

7) కోరికలపై అదుపు (COD)

- ఆహారం, డబ్బు, సమయం మరియు శక్తి వంటి అన్ని రకాల వనరులను వృథా చేయుటను నివారించడానికి సర్వప్రయత్నములు చేయాలి.
- బాలవికాస్ పిల్లలు మరియు పాఠశాల పిల్లలపై ఎక్కువ దృష్టి పెట్టవచ్చు.

8) రాష్ట్ర స్థాయి వేడుకలు :

- సంస్థలోని అన్ని వేడుకలని కవర్ చేయడానికి సమగ్రమైన ప్రణాళిక తయారుచేయాలి.
- అధిక సంఖ్యలో వ్యక్తులందరూ పాల్గొనేలా ప్రోత్సహించండి.
- సంస్థద్వార నిర్వహించు అన్ని కార్యకలాపాలు మరియు స్వామివారి సందేశాలను (Exhibition) ప్రదర్శనశాల ద్వారా అందరూ తెలుసుకునేలా ఏర్పాట్లు చేయండి.
- శ్రీ సత్యసాయి అవతార ఉద్యమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి.

9) శ్రీ సత్యసాయి గ్రామసేవ :

- సేవా నాణ్యతను మెరుగు పరచడం మరియు కొత్త గ్రామాలకి విస్తరించడం మన లక్ష్యం.
- ప్రస్తుతం భారతదేశంలో SSSSO యొక్క దక్షిణ మండలంలో, 1636 దత్తత గ్రామాలు స్వీకరించబడినవి. దీన్ని 2000కి పెంచాలని ప్రణాళిక చేద్దాం, తద్వారా 6000 గ్రామాల జాతీయ లక్ష్యాన్ని సాధించడంలో మన వంతు పాత్ర నిర్వహించగలం.

10) శ్రీ సత్యసాయి ప్రేమతరు :

- స్వామి అనుగ్రహం వల్ల సౌత్ జోన్ లో 3,74,371 మొక్కలు నాటగలిగాం.
- ఇప్పుడు మనం ఈ మహత్తర కార్యంలో ప్రతి భక్త కుటుంబాన్ని భాగస్వాములను చేద్దాం. 2025-26లో ప్రతి సాయికుటుంబం ప్రతినెలలో ఒక మొక్క చొప్పున 24 మొక్కలు నాటేలా వారిని ప్రేరేపించాలి.
- రాష్ట్రం ఒక రోజును ప్రకటించవచ్చు- ఉదా ప్రతినెల మొదటి గురువారం శ్రీ సత్యసాయి ప్రేమతరు రోజు.
- కన్వీనర్లు అందరినీ ప్రోత్సహించాలి, వివరాలు సేకరించాలి మరియు ప్రతినెల జిల్లా అధ్యక్షులకు రిపోర్ట్ చేయండి.
- ప్రతికుటుంబం స్వామికి సమర్పించే ఘనమైన నైవేద్యంగా ప్రేమతరు కార్యక్రమాన్ని భావించండి.

11) SSS NLP (శ్రీ సత్యసాయి నేషనల్ లీడర్ షిప్ కార్యక్రమం)

- స్వామి యొక్క అనంతమైన దయతో శ్రీ సత్యసాయి నేషనల్ లీడర్ షిప్ కార్యక్రమం చాలా చక్కగా నడుస్తున్నది.
- రాబోయే దశల్లో కూడా మన వంతు కృషి చేద్దాం.

## 12) విస్తరణ (Expansion)

- "**Expansion is life**", అన్నారు స్వామి. సంస్థ విస్తరణ మనందరి సమిష్టి కర్తవ్యం.
- ఒకసారి ఒక భక్తుడు దైవ సన్నిధిలో మాట్లాడుతూ సాయి సంస్థలు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ఎలా విస్తరిస్తున్నాయో తెలియజేసాడు . "ప్రాంతం కాదు, ఇంచి, ఇంచి" అన్నారు స్వామి. అంటే స్వామియొక్క ప్రేమను దేశంలోని ప్రతి అంగుళానికి చేర్చడానికి మనం సన్నద్ధులం కావాలి.
- ఇక్కడ కూడా మనం ఖచ్చితమైన ప్రణాళికను కలిగి ఉండాలి.
- జిల్లా అధ్యక్షులు ఇప్పటికే ప్రణాళిక కలిగి ఉండవచ్చు. 2025 జనవరి నుండి-డిసెంబర్ వరకు తన జిల్లాలో ఏ సమితిలో ఏ నెలలో ఒక భజన కేంద్రం, ఒక భజన మండలి, ఒక గ్రామం, విద్యాజ్యోతి పాఠశాల మొదలైనవి అదనంగా జోడించాలి అని గుర్తించగలగాలి. కేవలం ప్రకటనలతో మాత్రమే ఆగిపోకుండా, కట్టుబాట్లను నిర్ణయించుకోవాలి, సరియైన ప్రణాళికలతో, సమయానుకూలంగా అమలు చేయాలి.
- ప్రస్తుతం కార్యక్రమాలు క్రమబద్ధంగా నిర్వహించని భజన మండళ్ల పునరుద్ధరణ కూడా ముఖ్యమైనది.
- భగవాన్ అనుగ్రహంతో ప్రస్తుతం, మనము సౌత్ జోన్ లో 1406 సమితులు, 2415 భజన మండళ్లు మరియు 916 భజన కేంద్రాలను కలిగి ఉన్నాము.

## 13) SSS అతిరుద్ర మహా యజ్ఞం: (14-25 ఫిబ్రవరి 2025)

- ప్రశాంతి నిలయంలో అతిరుద్ర మహాయజ్ఞం జరిగినప్పుడు, ప్రతి ప్రదేశంలో, ఈ మహాయజ్ఞాన్ని అందరూ చూసే అవకాశాలు కల్పించవచ్చు (ప్రశాంతి నిలయం ఆఫీషియల్ యూ ట్యూబ్ ఛానెల్ లో లైవ్ ప్రదర్శిస్తారు).
- ప్రతి సమితి భవనం భక్తుల రుద్ర పఠనంతో యజ్ఞభూమిగా ఉండాలి.
- ఇందులో పాల్గొనడానికి అన్ని వేదపాఠశాలలను సంప్రదించవచ్చు.
- ప్రజలు పాల్గొనడానికి తగిన అనుమతితో దేవాలయాల మందిరాలు ఉపయోగించవచ్చు.
- స్వామియొక్క అనంతమైన అనుగ్రహంతో, అన్ని ప్రాంతాలను యజ్ఞభూమిగా మార్చండి. భగవాన్ మనకి గుర్తు చేస్తున్నారు "భారతదేశం యజ్ఞభూమి, పుణ్యభూమి మరియు త్యాగభూమి."

14) బహిరంగ వేడుకలు :

- స్వామి దివ్య సందేశాలను, సంస్థ కార్యకలాపాల యొక్క ప్రత్యేకతను మనం అందరికీ చేరవేయాలి. పబ్లిక్ ఫంక్షన్లద్వారా అవగాహన కలిగించడం చాలా ముఖ్యమైనది. పబ్లిక్ ఫంక్షన్లు చాలా సందర్భోచితంగా నిర్వహించాలి.

15) ప్రశాంతి నిలయానికి ప్రముఖుల సందర్శన :

- సమాజంలో ఉన్న ప్రముఖులను, శ్రీ సత్యసాయి బోధనల వైపు మొగ్గుచూపే వారిని ప్రశాంతి నిలయాన్ని సందర్శించడానికి ఆహ్వానించాలి.

16) కమిటీల ఏర్పాటు :

- కార్యక్రమాల నిర్వహణలో చాలా క్రమబద్ధమైన ప్రణాళిక మరియు అమలు అవసరం. రాష్ట్ర మరియు జిల్లాస్థాయిలలో కమిటీల ఏర్పాటు ద్వారా ఆశించిన ఫలితాలను సాధించవచ్చు.

17) యువ ఉత్తేజం :

- సంస్థలో సాయి యూత్ సభ్యులను, NLP గ్రాడ్యుయేట్లను మరియు బాలవికాస్ పూర్వ విద్యార్థులను కలిగి ఉన్నాము. ఈ ముగ్గురిని ఏకతాటిపైకి తీసుకురావడం మన కర్తవ్యం. శ్రీ సత్యసాయి సేవా సంస్థల అభివృద్ధికి ఈ ముమ్వురి కలయిక సహాయపడుతుంది.

18) మన ప్రియమైన భగవాన్ 100వ పుట్టినరోజు :

- ఇది ఒకరోజు లేదా ఒకనెల వ్యవహారం కాదు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన నిరంతర కార్యక్రమాలను మనం ప్రణాళిక చేస్తున్నాము.
- ప్రతి కుటుంబం ఈ వేడుక జరుపుకోవాలి.
- ప్రతి హృదయం పరివర్తన చెందాలి.
- దివ్య ప్రేమ ప్రతి గుమ్మానికి చేరుకోవాలి.
- ఈ గొప్ప అవకాశాన్ని పూర్తిగా గ్రహించి, ప్రణాళిక సిద్ధం చేద్దాం.

19) సాయి కనెక్ట్ :

- అందరి సభ్యుల నమోదు. ⋆ అన్ని యూనిట్ల నమోదు.
- ఆఫీస్ బేరర్లందరి నమోదు. ⋆ అన్ని కార్యాచరణ యూనిట్ల నమోదు.
- జనవరి 2025లో గరిష్టాన్ని సాధించాలి.
- దీని కోసం రాష్ట్ర ఐటీ బృందం కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి.

**20) ప్రశాంతి సెక్యూరిటీ :**

- శతజయంతి వేడుకల సందర్భంగా లక్షలాది మంది ప్రజలు ప్రశాంతి నిలయానికి చేరుకుంటారు. రాష్ట్రంలో పీఎస్ గ్రూపును బలోపేతం చేయబోతున్నాం. PS శిక్షణ కోసం ప్రతి జిల్లా నుండి 3-4 మంది సభ్యులను గుర్తించాలి.

**21) వృత్తిపరమైన సమూహాలు :**

- స్వామియొక్క అనంతమైన దయతో, మనం ఉపాధ్యాయులు, న్యాయవాదులు వైద్యులు మరియు మీడియా వ్యక్తుల కోసం ప్రత్యేక సెషన్లను ప్రారంభించాము.
- ఈ కార్యక్రమాన్ని భగవాన్ ఎంతో ఆశీర్వదించారు.
- ఇంకా ఎవరైనా ప్రొఫెషనల్ నిపుణులు అందుబాటులో ఉంటే, ఈ గ్రూపులలో చేర్చుకోవాలి.

**22) విద్యార్థి కార్యక్రమాలు :**

- భగవాన్ అనుగ్రహంతో, ప్రతి వారం విద్యార్థుల కోసం విలువల ఆధారిత జీవనంపై సెషన్‌లు నిర్వహిస్తున్నాము. SSS గ్రూమింగ్ ఫర్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్, ఇంగ్లీష్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్ మొదలైనవి సమర్థవంతంగా నిర్వహించబడుతున్నాయి.

**23) వేద పోషణ :**

- దివ్య అవతార ఉద్యమంలో వేద పోషణ అతి ముఖ్యమైన భాగం.
- దీనిని యువతకు, విద్యార్థులకు మరియు ఆధ్యాత్మికంగా ఆసక్తి గల వ్యక్తులకు విస్తరించాలను కుంటున్నాము.
- వీలున్న చోటల్లా ప్రముఖ ఆలయాల్లో వేద పఠనం చేయవచ్చు, వేద పాఠశాలలు స్థాపించవచ్చు.
- వేద బోధనకు సమితిలు కేంద్రాలు కావాలి.

**24) విలువల కోసం పరుగు :**

- (నవంబర్ 2025–జూలై 2026) పూర్తి వివరాలు త్వరలో అందించబడతాయి.

**25) షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ (లఘుచిత్రాల ఉత్సవం) (నవంబర్ 2024–జూలై 2025)**

- ఇందులో నైపుణ్యం ఉన్న యువకులను గుర్తించాలి.
- **SSS దివ్యాంగ్ జన సేవ :**
- 2025 లో దీనిపై మరింత దృష్టి పెట్టాలి. మీ ప్రాంతంలోని దివ్యాంగులను ఈ సేవలో నమోదు చేయించాలి.

26) నెలవారీ సాధనా శిబిరాలు :

మన ప్రాథమిక కార్యకలాపాలపై అవగాహన కల్పించే స్పష్టమైన ఉద్దేశ్యంతో, సాధనా శిబిరాల కార్యాచరణ ప్రణాళిక ఇక్కడ జత చేయబడింది.

### 1వ సాధనా శిబిరం – భజనలపై : 3 గంటలు

* స్వర ఉచ్చారణ
* స్వర ప్రాక్టీస్
* శృతిలో ఎలా పాడాలి
* సరైన స్వరం కోసం సరైన భజనల ఎంపిక
* భజనలలో పదాల అర్థం

### 2వ సాధనా శిబిరం – భజన మార్గదర్శకాలపై : 3 గంటలు

* సమయపాలన యొక్క ప్రాముఖ్యత
* హాజరులో క్రమబద్ధత యొక్క ప్రాముఖ్యత
* ఒక కార్యక్రమంలో భజనల క్రమము
* భజనల కోసం కూర్చోవడానికి వసతి మరియు ఇతర ఏర్పాట్లు, వాటి ప్రాముఖ్యత
* ఆడియో పరికరాల నిర్వహణ
* వేదిక, దండలు, పూలు, కర్పూరం, హారతి, గంట, పండ్లు, స్వామికి మార్గం (swami path), స్వామి సింహాసనం ప్రాముఖ్యత, రుమాలు ఎక్కడ మరియు ఎలా ఉంచాలి వంటి అంశాల ఆధ్యాత్మిక ప్రాముఖ్యత.
* స్వామి వస్త్రాన్ని ఎలా ఉంచాలి ?

### 3వ సాధనా శిబిరం – భజన గానంపై : 3 గంటలు

* భజనల అభ్యాసం / గానంలో పరిపూర్ణత
* కొత్త భజనలను పరిచయం చేయడం
* "అసతో మా..." యొక్క అంతరార్థం మరియు పఠన విధానం
* "ఓం తత్ సత్ శ్రీ---" అంతరార్థం మరియు పద్ధతి
* విభూతి ప్రసాదం/ విభూతి మంత్రం యొక్క ప్రాముఖ్యత
* విభూతి మంత్రం జపించే విధానం

## 4వ సాధనా శిబిరం – నగరసంకీర్తనపై : 2 గంటలు

* నగరసంకీర్తనపై భగవాన్ సందేశం
* నగరసంకీర్తనపై భగవాన్ మార్గదర్శకాలు
* నగరసంకీర్తన యొక్క ప్రయోజనాలు
* నగరసంకీర్తన భజనల ఎంపిక అభ్యాసం
* శతాబ్ది సంవత్సరానికి మహా నగరసంకీర్తన కోసం ప్రణాళిక

## 5వ సాధనా శిబిరం – వ్యక్తిగత సాధన– ఓంకారం వర్క్‌షాప్ : 2 లేదా 3 గంటలు

* ఓంకారం అంటే ఏమిటి ? మరియు ఓంకారం ఎందుకు జపించాలి.
* ఓంకారం ఎలా జపించాలి.
* భగవాన్ చెప్పినట్లుగా 21 సార్లు ఎందుకు జపించాలి.
* ఓంకారం పలించడం యొక్క ఆచరణాత్మక ప్రదర్శన.
* ఓంకారం యొక్క అంతర్గత ప్రాముఖ్యత.
* ఓంకారం యొక్క ఆధ్యాత్మిక మరియు ఆరోగ్య ప్రయోజనాలు.

## 6వ సాధనా శిబిరం – సుప్రభాతంపై : 2 గంటలు

* సుప్రభాతం అంటే ఏమిటి ?
* సుప్రభాతం ఎందుకు జపించాలి ?
* సుప్రభాతం ఎలా జపించాలి ?
* సుప్రభాతం యొక్క అంతర్గత అర్థం.
* సుప్రభాతం పలించడం సాధన.
* సుప్రభాతం పలించడం వల్ల కలిగే ప్రయోజనాలు

## 7వ సాధనా శిబిరం – జ్యోతి ధ్యానంపై : 3 గంటలు

* జ్యోతి ధ్యానంపై భగవాన్ మార్గదర్శకాలు.
* జ్యోతి ధ్యానం అంటే ఏమిటి ?
* జ్యోతి ధ్యానం ఎలా చేయాలి ?
* జ్యోతి ధ్యానం యొక్క అంతర్గత ప్రాముఖ్యత.
* జ్యోతి ధ్యానం యొక్క ప్రయోజనాలు.

## 8వ సాధనా శిబిరం - కుటుంబ సాధనపై : 2 గంటలు

* కుటుంబ సాధన అవసరం.
* కుటుంబ భజనల అవసరం మరియు ప్రయోజనాలు.
* కుటుంబ నారాయణ సేవ.
* ఫ్యామిలీ స్టడీ సర్కిల్ (కుటుంబ అధ్యయన మండలి).

## 9వ సాధనా శిబిరం — సంభాషణ నిర్వహణ / పరస్పర సంభాషణ : 3 గంటలు

* సంభాషణ తీరుపై భగవాన్ మార్గదర్శకాలు.
* "సర్వజీవ నమస్కారం కేశవం ప్రతిగచ్ఛతి- - -."
* మీరు ఎల్లప్పుడూ ఇతరుల మాటలు అంగీకరించక పోవచ్చు, కానీ ఎల్లప్పుడూ మీ తిరస్కారమును మృదువుగా తెలియపరచ వచ్చును.
* మనస్సుపై మాటల ప్రభావం.
* సమితి సభ్యులతో ఎలా సంభాషించాలి.
* సానుకూలంగా ఎలా మాట్లాడాలి / సానుకూల పదాలు లేదా మాటలు.
* మనం గెలవాల్సిన 5 రకముల క్లేశాల పై స్వామివారి ప్రసంగం.

## 10వ సాధనా శిబిరం - సాయి సాహిత్య వైభవం : 2 గంటలు

* సాయి సాహిత్యం - వివిధ కోణములు. (పద్యసూక్తులు, దివ్యోపన్యాసములు, వాహినీలు....)
* సాయి సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ఆవశ్యకత.
* సాయి సాహిత్యం అధ్యయనం యొక్క ప్రయోజనాలు.
* సాయి సాహిత్య అధ్యయనం యొక్క అనుభవాలను పంచుకోవడం.
* సనాతన సారథి సభ్యత్వాన్ని పెంచే పద్ధతులు.
* నేటి ప్రపంచంలో స్వామి సందేశం యొక్క ప్రాముఖ్యత.

## 11వ సాధనా శిబిరం — బాధ్యుల (office bearers) కోసం ప్రత్యేకంగా : 2 గంటలు

* భక్తుడు, సభ్యుడు మరియు బాధ్యుల మధ్య వ్యత్యాసం.
* బాధ్యులకు స్వామి సలహా.
* మన సంస్థలో బాధ్యుల పాత్రలు మరియు బాధ్యతలు.
* బాధ్యుల ప్రవర్తన/ నడవడిక.

## 12వ సాధనా శిబిరం - వేదంపై :

* వేదపఠనం యొక్క ప్రాముఖ్యత.
* వేదపఠనంపై స్వామివారి సందేశం.
* వర్తమాన సమాజంలో వేదపఠన ఆవశ్యకత / అవసరం.
* వేదం పఠించడం వల్ల కలిగే ప్రయోజనాలు.
* వేద మంత్రాలలో శృతి యొక్క ప్రాముఖ్యత.

## ముగింపు :

★ శతాబ్ది సంవత్సర వేడుక - ఒక గొప్ప బాధ్యత మరియు సువర్ణ అవకాశం.

★ అంకిత భావనతో మరియు స్వీయపరివర్తనతో మన ప్రియాతి ప్రియమైన స్వామికి మన ప్రేమ మరియు కృతజ్ఞతలు తెలియజేయడానికి ఇది సమయం.

★ మన ద్వారా చేసేది, చేయించేది స్వామియే అని ఎల్లప్పుడూ గుర్తుంచుకొని, స్వామిని స్మరించుకోవాలి.

★ ఇది స్వామి ఇచ్చిన అవకాశం మాత్రమే, మన ఎంపిక కాదు.

★ ఈ అవకాశం పోగొట్టుకోవద్దని స్వామి మనకు గుర్తు చేస్తున్నారు, ఎందుకంటే మనము దీనిని మళ్ళీ పొందలేము.

★★★★★ జై సాయిరాం ★★★★★